తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 201 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | గురువారం 26 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## మెదక్ చర్చిలో నాడు మాటిచ్చి సీఎంగా తిరిగొచ్చా..

# 192 కోట్ల అభివృద్ధి పనులు




- ఈ చర్చి నిర్మాణం 1914లో ప్రారంభమై 1924లో పూర్తయింది.
- మెదక్ జిల్లాలో రూ.192 కోట్లతో పలు అభివృద్ధి
- నేను పీసీసీ అధ్యక్షుడుగా ఇక్కడికి వచ్చి ఆశీస్సులు తీసుకున్నా..
- ముఖ్యమంత్రి హెూదాలో ఈ చర్చికి వస్తానని ఆనాడు మాట ఇచ్చా
- రూ.35 కోట్లతో ఏడుపాయల వద్ద రోడ్డు విస్తరణ, డివైడర్ నిర్మాణం, హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు
- మహిళలకు రూ.100 కోట్ల బ్యాంక్ లింకేజీ చెక్ అందజేశారు.
- శతాబ్ది ఉత్సవాలతో పాటు భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇవాళ ఇక్కడకు వచ్చా.

**శాసనసభ/ హైదరాబాద్ :** మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. బుధవారం మెదక్ చర్చిలో క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఏసు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.వందేళ్లు పూర్తి చేసుకుని మెదక్ చర్చి ఒక గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందింది. అలాంటి చర్చి అభివృద్ధికి అవసరమైన నిధులు మా ప్రభుత్వం విడుదల చేసింది. ఈ చర్చికి నాకు గొప్ప అనుబంధం ఉంది.నేను పీసీసీ అధ్యక్షుడుగా ఇక్కడికి వచ్చి ఆశీస్సులు తీసుకున్నా.. మళ్లీ ముఖ్యమంత్రి హెూదాలో ఈ చర్చికి వస్తానని ఆనాడు మాట ఇచ్చా అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.శతాబ్ది ఉత్సవాలతో పాటు భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇవాళ ఇక్కడకు వచ్చా. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధిక లబ్ది జరుగుతుంది. పేదలకు అందించే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లోనూ వారికి ఎక్కువ లబ్ది జరుగుతోంది అని సీఎం రేవంత్ చెప్పారు.ఆనాడు క్రిస్టియన్ మెషినరీలు విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించారు.

మిగతా »»4లో

## మేధావులూ..వారితో

### మా పాలనను పోల్చిచూడండి




**ఢిల్లీ / శాసనసభ:** స్వాతంత్ర్యం వచ్చాక భాజపా ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని ఇతర పార్టీల పాలనతో పోల్చి చూడాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. కెన్‌-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు ఆయన నేడు ఖజురహోలో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రెండు నదుల జలాలను ఆయన ప్రాజెక్టు నమూనాలో పోశారు. అనంతరం రిమోట్ బటన్ సాయంతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ.. ''భాజపా ప్రభుత్వానికి రాష్ట్రంలో ఏడాది పూర్తయింది. ఈ కాలంలో ఇక్కడ అభివృద్ధికి కొత్త దిశ లభించింది. ఇక్కడ రూ.వేల కోట్ల విలువైన కార్యక్రమాలు మొదలయ్యాయి. నేడు కెన్‌-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు శంకుస్థాపన జరిగింది. దేశాభివృద్ధిలో అటల్ బిహారీ వాజ్‌పేయీ కీలక పాత్ర పోషించారు. సుశాసన్ దినోత్సవం మా ప్రభుత్వానికి ఒక్కరోజు కార్యక్రమం కాదు..మా గుర్తింపు అది.దేశ ప్రజలు మూడోసారి కేంద్రంలో ఎన్డీయే సర్కారును ఎన్నుకొన్నారు. ఇక మధ్యప్రదేశలో వరుసగా మా పార్టీని ఎన్నుకోవడంలో సుపరిపాలన పాత్ర చాలా కీలకం. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశంలోని మేధావులు కొన్ని ప్రమాణాలను తీసుకొని.. కాంగ్రెస్, లెఫ్ట్, కుటుంబ, సంకీర్ణ పార్టీల పాలనలో ఏం పనులు జరిగాయి..?

మిగతా »»4లో

### 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన

## ఉత్పత్తి లక్ష్యంతో ముందుకెళ్తున్నాం

- కొత్త క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ విధానాన్ని ప్రతిపాదించినట్లు వెల్లడి
- అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని వెల్లడి
- తెలంగాణలో విద్యుత్ డిమాండ్ క్రమంగా పెరుగుతుందన్న భట్టి విక్రమార్క



**శాసనసభ / హైదరాబాద్ :** 2030 నాటికి స్వచ్ఛమైన, స్థిరమైన 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, జాతీయస్థాయిలో పెట్టుకున్న లక్ష్యాన్ని అందుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం ఒక కొత్త క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ విధానాన్ని ప్రతిపాదించిందన్నారు.దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ విద్యుత్ డిమాండ్ క్రమంగా పెరుగుతోందన్నారు. 2023-24లో 15,623 మెగావాట్లుగా ఉన్న విద్యుత్ డిమాండ్ 2027-28 నాటికి 20,968, 2034-35లో 31,809 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను నిర్బంధించడం పట్ల హరీష్ రావు ఫైర్

- ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామిని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్
- 'సమగ్ర శిక్ష ఉద్యోగుల టెంట్ల ముందు నుంచే వెళ్తున్న ముఖ్యమంత్రి గారూ. టెంట్లు పీకేయడం కాదు, వారి సమస్యకు పరిష్కారం చూపండి.



**శాసనసభ/ హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను నిర్బంధించడం పట్ల మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామిని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మెదక్ పట్టణంలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను పోలీస్ స్టేషన్ తరలించి,నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు హరీష్ రావు.'సమగ్ర శిక్ష ఉద్యోగుల టెంట్ల ముందు నుంచే వెళ్తున్న ముఖ్యమంత్రి గారూ. టెంట్లు పీకేయడం కాదు, వారి సమస్యకు పరిష్కారం చూపండి. 15రోజులుగా ఆందోళన చేస్తున్న వారి ఆవేదన అర్థం చేసుకోండి.' అని హరీష్ రావు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.అంతేకాకుండా.

మిగతా »»4లో

### సామాన్యుల చుట్టంగా 'భూ భారతి 2024' చట్టం - ధరణికి, ఆర్వోఆర్ చట్టానికి ఉన్న వ్యత్యాసాలు, కొత్త అంశాలు ఇవే !

నిస్సహాయులకు అండగా న్యాయ సహాయ వ్యవస్థ ● 18 లక్షల ఎకరాల పార్ట్ ● బీ భూముల హక్కులకు మార్గం సుగమం ● 24 లక్షల ఎకరాల ఎసైన్డ్ భూముల్లోని అర్హులకు పట్టాలు ● సమస్యల పరిష్కారానికి అప్పీళ్లు



**శాసనసభ/ హైదరాబాద్ :** భూ సమస్య పరిష్కారానికి ఎలా సాయం పొందాలో.. ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలో తెలియని రైతులకు ఉచిత న్యాయ సహాయాన్ని ప్రభుత్వం అందించేలా కొత్త ఆర్వోఆర్ చట్టం ఉపయోగపడుతుంది. ఇనాం భూములకు హక్కులు, ఎసైన్డ్ భూములకు పాసుపుస్తకాలు, పార్ట్‌-బీలో చేరిన భూముల సమస్యలను పరిష్కారించనుంది. రాష్ట్రంలో ప్రజావాణి కార్యక్రమాల్లో రైతుల నుంచి వచ్చిన సమస్యలపై ప్రభుత్వం పరిశీలన చేసింది. ఈ నేపథ్యంలో కొత్తగా ఆర్వోఆర్‌-2024 చట్టంలో భూ సమస్యలకు పరిష్కార మార్గాలను చూపింది. ఈ సందర్భంగా ధరణి-2020, ఆర్వోఆర్-2024 (భూ భారతి) చట్టాల మధ్య ఉన్న వ్యత్యాసాలు, సారూప్యతలు, కొత్తగా తెచ్చిన సెక్షన్లు, రద్దయినవాటిపై విశ్లేషణాత్మక కథనం.లాలయ్య అనే నిరుపేద రైతు దగ్గర ఎకరా ఇనాం భూమి ఉంది.

మిగతా »»4లో

## నేడు సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖుల భేటీ



- ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు సీఎంతో సమావేశం
- సీఎంతో భేటీపై హీరోలు, దర్శకనిర్మాతలకు దిల్ రాజు సమాచారం
- తాజా పరిణామాలు, చిత్ర పరిశ్రమ అభివృద్ధిపై భేటీలో చర్చ

మిగతా »»4లో

## కజకిస్తాన్ లో కూలిన విమానం 30 మంది ప్రయాణికులు మృతి



### ఇచ్చిన హామీలను కాంగ్రెస్

## తుంగలో తొక్కింది

- ఆడబిడ్డకు ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.30 వేలు బాకీ పడిందని వ్యాఖ్య
- కాంగ్రెస్ ఏడాది పాలనలో నేరాలు 40 శాతం పెరిగాయని విమర్శ



## తెలంగాణలో ప్రజాపాలన భేష్: పొన్నం లేఖకు రాహుల్ గాంధీ రిప్లై



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాసిన లేఖపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇందిరమ్మ రాజ్యంలో రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో మరింత ముందుకు వెళ్తామని పేర్కొంటూ మంత్రి పొన్నం..రాహుల్ గాంధీకి లేఖ రాశారు. రాహుల్ నాయకత్వంలో ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా..

మిగతా »»4లో

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక

గురువారం 26 డిసెంబర్ - 2024

# అటల్ బిహారీ వాజపేయి 100వ జయంతి వేడుకలు





**చండూర్ డిసెంబర్ 25 (శాసనసభ న్యూస్):** మునుగోడు మండల కేంద్రంలోని భారతరత్న భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పాయ్ 100 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మాజీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి మాజీద్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కొత్త శంకర్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, దళిత మోర్చా మండల ఉపాధ్యక్షుడు పెనుమండ్ల రాము, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పందుల నరేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ చంద్రశేఖర్





**జహీరాబాద్, శాసనసభ న్యూస్ డిసెంబర్ 25 :** జహీరాబాద్ పట్టణంలోని మెథడిస్ట్ చర్చ్‌లో బుధవారం క్రీస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిపుకున్నారు. చర్చిలో జరిగిన ప్రార్థనల్లో మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ ప్రమీల పాల్గొన్నారు. క్రైస్తవ సోదరులకు మాజీ మంత్రి చంద్రశేఖర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జహిరాబాద్ ప్రాంత ప్రజలందరికీ ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు , క్రైస్తవ సోదర సోదరీమణులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన

- కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ చంద్రశేఖర్.





**జహీరాబాద్, (ఝరాసంఘం) శాసనసభ న్యూస్ డిసెంబర్ 25 :** కోల్లూర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం నాడు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ హాజరైన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీఎస్ ఐడీసీ చైర్మన్ తన్వీర్ , మండలల అధ్యక్షులు హన్మంతరావు పటేల్, శ్రీనివాస్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు , యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ , మాజీ జడ్పీటిసి నరేష్ , ఖాజా మీయ , మొయిజ్ , ఇనాయత్ , వేణు గోపాల్ రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి కేంద్రం క్రైస్తవ సోదర,సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు



**కొండమల్లేపల్లి శాసనసభ న్యూస్ డిసెంబర్ 25 :** క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని కొండమల్లేపల్లి క్రైస్తవ సోదర, సోదరీమణులకు కొండ మల్లేపల్లి మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు టి పి సి సి సభ్యులు టిఏపిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల శ్రీధర్ రేఖ రెడ్డి %ెం%కొండ మల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరు వేమన్ రెడ్డి , హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ అంటే ఏసు ప్రభువును జ్ఞాపకం చేసుకునే యేసును ఆరాధించే సమయం. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ, సహనం, కరుణ పూర్వక అనుబంధాలను మేలుకొలుపుతూ ఏసు బోధనలను ఆదరించే సందర్భం.ధర్మం,విశ్వాస పూరితమైన గమనానికి ఏసుక్రీస్తు జీవనం మనందరికీ ప్రేరణనిస్తుంది.ఈ సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులలో శాంతి, సామరస్యం విరాజిల్లాలని ఆ యేసు దేవుని ప్రార్థిస్తున్నాను. క్రైస్తవులంతా భక్తి, శ్రద్ధలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని క్రైస్తవ సోదర, సోదరీమణులను ఆకాంక్షిస్తున్నాను అని ఆయన తెలిపారు.

# చిలకమర్రిని వెంటాడుతున్న ప్రమాదాలు

**- అంధకారంలో...జాతీయ రహదారి.. వెలగని వీధి దీపాలు.. నిత్యం ప్రమాదాలు..**

**- అధికారుల పర్యవేక్షణా లోపం... కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం..**



**గుడిపల్లి మండలం శాసనసభ న్యూస్ డిసెంబర్ 25 :** చీకటిపడితే చాలు ప్రమాదం ఎటువైపునుండి వస్తుందోనని ఆ గ్రామ ప్రజలు రోడ్లు దాటాల్సిన పరిస్థితి. పేరుకే జాతీయ రహదారి ఒక్క వీధి లైటు కూడా వెలగని దుస్థితి పగటిపూట అలం కారప్రాయం గా దర్శనిమిస్తూ...అధికారులని ర్లక్ష్య ధోరణి కి నిదర్శనం గా రాత్రిపూట వెక్కిరిస్తు న్నాయి.వీధి లైట్లను మరమ్మత్తు లు చేయడంలో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలే చలికాలం దట్టమైన పొగమంచుతో పాటు కుక్కల బెడద అధికంగా ఉండడం.వీధి దీపాలు వెలగక పోవడం ఇక్కడి ప్రజలకు శాపంగా మారింది. దేవరకొండ,మహాబీ చిలకమర్రి వద్ద జాతీయ రహదారిపై ప్రయాణించాలంటే సాహసమే.. రహదారిపై ఉన్న వీధి దీపాలు వెలగకపోవ డంతో నిత్యం అనేక ప్రమాదాలు చోటుచేసు కుంతున్నాయి. ప్రధానంగా జడ్చర్ల,కోదాడ రహదారిపై ఉన్నటువంటి ఈ గ్రామానికి విద్యుత్ వీధిదీపాలు కరువయ్యాయి. రాత్రి అయితే చాలు కరెంటు స్తంభాల మీద ఒక్క లైట్ వెలిగిన పరిస్థితి. దీంతో ఇక్కడ ప్రజలు అంధకారంలో మగ్గిపోతున్నామని వాపోతున్నారు... నల్గొండ జిల్లా, గుడిపల్లి మండలం, చిలకమర్రి గ్రామంలో విద్యుత్ వీధి దీపాలు వెలగక జాతీయ రహదారిపై నిత్యం ప్ర మాదాలు జరిగి ఎందరో ప్రాణాలు కోల్పోయా రని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం చేసినప్పుడు అధికారులు... కాం ట్రాక్టర్లు ఏదో ఫార్మాలిటీ ప్రకారం విద్యుత్ వీధి లైట్లు ఏర్పాటుచేశారు. కానీ ఇప్పటి వరకు ఒక్కరో జు కూడా వెలగలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.. ప్రస్తుతం చలికాలం సీజన్ నేపథ్యంలో రాత్రి హైవేపై కుక్కల బెడద.... దట్టమైన పొగమంచు కమ్ముకొని ఉండటంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటు న్నాయని.... ఇంత జరుగు తున్నా అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదంటూ ఆరోపణలు వినిపిస్తున్నా యి.. విద్యుత్ విధి దీపాలు లేక నిత్యం డేంజర్ బెల్స్ మోగిస్తున్న జడ్చర్ల, కోదాడ రహదారిపై ఉన్న టువంటి చిలకమర్రి గ్రామంలో వీధి దీపాలు వెలిగేలా అధికారు లు చొరవ చూపాలని,ప్రమా దాలు నివారించాలని, గ్రామస్తులు, వాహనదా రులు కోరుతున్నారు.

# ఘనంగా వాజపేయి శతజయంతి వేడుకలు

## ఆయన చిత్రపటానికి పూలమాలలు, నివాళులు ఆయన సేవలు మరువలేనివి





**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 25):.** మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజపేయి శతజయంతి ఉత్సవాలను యాచారం మండల కేంద్రంలో భారతీయ జనతా యువమోర్చా నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పిస్తూ, ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం ఈ కార్యక్రమంలో భాగంగా.. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆయన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి, తన చిన్నతనంలోనే దేశభక్తి వైపు అడుగులు వేశారు. దేశభక్తి భావాలతో బిజెపి వైపు రాజకీయాలలో తనదైన శైలితో కార్యకర్త నుంచి ఒక దేశ ప్రధానిగా 10 సంవత్సరాలు సేవలందించారు. బిజెపి హిందూ సిద్ధాంతం ఉన్న, ఆయన సేవలో అన్ని మతాలను ఆదరించేవాడని యావత్ భారతదేశ ప్రజలు, మేధావులు, రాజకీయ పార్టీ నాయకులు గుర్తించారు. బిజెపి కార్యకర్తలు ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన అడుగుజాడల్లోని ప్రతి ఒక్క కార్యకర్త అడవులు వేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పగుడాల శ్రీశైలం, రాష్ట్ర నాయకులు శాంతి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బీరప్ప, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నాడి కుడి కృష్ణ, బిజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, నాయకులు విజయ్ కుమార్, శ్రీధర్ గౌడ్, నరేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 18వ వార్షికోత్సవ సభకు భారీగా

## తరలిన చండూర్ మండల సుశ్రుత గ్రామీణ వైద్యులు



**చండూర్ డిసెంబర్ 25 (శాసనసభ న్యూస్):** నల్గొండలో అద్దంకి బైపాస్ రోడ్డు లో జరుగుతున్నసుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 18వ వార్షికోత్సవానికి చండూరు గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు బుధవారం భారీగా బయలుదేరారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు దంతూరి సాయిలు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఎం పి, ఆర్ ఎం పి గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు నాగిళ్ళ నరసింహ,ప్రధాన కార్యదర్శి పోలగోని రమేష్,ఉపాధ్యక్షులు నల్పరాజు యాదగిరి, వేంపటి రవి,చామలపల్లి మాజీ ఎంపీటీసీ.. గ్రామీణ వైద్యుడు నేర్లకంటి రవికుమార్ సాగర్, సంగెపు మల్లేష్, దోర్నాల నరసింహ,మిర్యాల పురుషోత్తం,చోల్లేటి ద్రోణాచారి, సుంకరి యాదగిరి,సైదులు,రాజు,రహీం,చంద్రమౌళి, మహేష్, వెంకటాచారి,సత్యనారాయణ, వెంకటేష్, జగన్నాథం,చండూర్ మండలం లోని అన్ని గ్రామాల గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని నల్లగొండ 18వ వార్షికోత్సవ సభకు భారీగా తరలివెళ్లారు.

# నల్గొండ జిల్లా ఎమ్మార్పీఎస్ శ్రీశైలం మాదిగ ఆధ్వర్యంలో మండలాలు మరియు గ్రామ శాఖ వారిగా కమిటీలు



**గుడిపల్లి మండలం శాసనసభ న్యూస్ డిసెంబర్ 25 :** గుడిపల్లి మండల కేంద్రంలో ఈరోజు జరిగిన ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ సమావేశంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం మాదిగ అధ్వర్యంలో కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ గుడిపల్లి మండల అధ్యక్షునిగా పోలే మహేందర్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.,మండ ల అధికార ప్రతినిధిగా ఎర్ర నరేందర్ మాదిగ కోదండపురం, ప్రధాన కార్యదర్శిగా బుర్రి దయాకర్ మాదిగ, ఉపాధ్యక్షులు అదాసు రమేష్ మాదిగ చిలకమర్రి, కార్యదర్శి అంతటి శ్రీను మాదిగ, కోశాధికారి పోలే అశోక్ మాదిగ, ప్రచార కార్యదర్శి ఇరిగి తిరుమల మాదిగ చిలకమర్రి, సంస్కృతిక కార్యదర్శి మాదారి శివ మాదిగ, మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజక వర్గం రాష్ట్ర నాయకులు మారుపాక గోపాల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్య దర్శి ఆడెపు నాగార్జున మాదిగ, పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో నూతన అధ్య క్షులు పోలే మహేందర్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ అడుగు జాడల్లో నడుస్తూ వర్గీకరణ సాధించేంతవరకు పోరాటంలో భాగ్యస్వాములమై నా జాతి చైతన్య పరచడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని నా మీద పెట్టిన ఇట్టి బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని జాతి సేవకు కృషి చేస్తూ ప్రతి మాదిగ జాతి ఇంట్లో వాళ్ళ ఇంటి బిడ్డగా ఒక అన్నగా ప్రతి కుటుంబానికి తోడుగా ఉంటానని నాకు ఈ బాధ్యతను నా భుజాలపై పెట్టినందుకు నాకు సహకరించిన రాష్ట్ర నియోజకవర్గ మండల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**కొండమల్లేపల్లి మండలం శాసనసభ న్యూస్ డిసెంబర్ 25 :** కొండమల్లేపల్లి మండలంలోని చింతకుంట్ల గ్రామచర్చిలో క్రిస్మస్ పండుగ సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పిఏసిఎస్ ఛైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి పాల్గొని చర్చిఫాదర్తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ డా.వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవులు క్రిస్మస్ పండుగను ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పెద్ద పండుగని అన్నారు.

# సీఎం సహాయనిధి పథకానికి విరాళాలు సేకరించిన సూర్య తేజ్ భట్,ధరణి తేజ్ భట్

## చిన్నారులను అభినందించిన మంత్రి కొండా సురేఖ.



**తుర్కయంజాల్, శాసన సభ :** ప్రతి పౌరుడూ సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని మంత్రి సురేఖ సూచించారు.మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్లో 8,6 వ తరగతి చదువుతున్న కూరపాటి సూర్య తేజ్ భట్, కూరపాటి ధరణి తేజ్ భట్ (అన్నా, చెల్లెలు సీఎం సహాయ నిధి కొరకు విరాళాలు సేకరిస్తున్న.తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ హెవెన్స్ కార్నర్ కి చెందిన చిన్నారులను మంత్రి కొండా సురేఖ సన్మానించారు.అభినందించారు.త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డికి చిన్నారులు అందజేస్తారని తెలిపారు, గతంలోనూ ఈ చిన్నారులు కేరళలో తుఫాన్లు సంభవించినప్పుడు విరాళాలు సేకరించి ఆ స్కూల్ యాజమాన్యానికి అందించడం జరిగిందని,పిల్లలు చేస్తున్న మంచి పనిని అభినందించి ఆశీర్వదించారు.విద్యార్థులను వెన్నంటి ప్రోత్సాహిస్తున్న తల్లిదండ్రులైన కూరపాటి నరసింహారాజు, గీతాస్రవంతిని మంత్రి సురేఖ అభినందించారు.

# క్రిస్మస్ వేడుకల్లో కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 25 :** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బుధవారం రోజు ఆగపల్లి గ్రామానికి చెందిన మంచాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంజీవ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి. కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకల సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోదూరి రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమల జంగయ్య.గుడిమల్ల చంద్రయ్య,మంచాల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సింగారం సుమన్,నాయకులు మర సురేష్,శ్రీనివాస్,నాని తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ



## ఏసుక్రీస్తు నీతివంతమైన మార్గంఏసుక్రీస్తు చూపిన మార్గంలో అందరం కలిసి నడుద్దాం

# భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు బాల గ్రాములో అన్నదాన కార్యక్రమం

## యాచారం మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు







**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 25):.** యాచారం మండలంలో యాచారం, మేడిపల్లి, చింతుల్ల, మొండి గౌరెల్లి, తదితర గ్రామాలలో భక్తిశ్రద్ధలతో చర్చిలలో ఉదయం 5 గంటల నుంచి 2 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలో ఇటువైపు చూసిన క్రీస్తు బోధనలను వినిపించారు. పాపాలు పోవుట కోసము క్రీస్తు ఈ లోకానికి వచ్చాడని పాస్టర్లు తెలిపారు. ఏసుక్రీస్తు మానవాళి పాపం పరిహారార్థ బలియాగం కోసం లోకానికి వచ్చాడని చెప్పారు. ప్రపంచంలో యేసుక్రీస్తు నీతివంతమైన మార్గమని చెప్పక తప్ప లేదన్నారు. క్రిస్మస్ వేడుకలలో ప్రతి ఇంట శాంతి సమాధానం ప్రేమను బోధించారు. ఏసుక్రీస్తు బోధనలే క్రైస్తవులతో శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. క్రిస్మస్ దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆర్థికమైన వనరులతో బాగుండాలని ఏసుక్రీస్తు ప్రజలందరికీ ఆశీర్వదించాడు. చింతుల్ల గ్రామములో సంఘం కాపరి జి ప్రవీణ్ పాస్టర్, అమ్మాజీ ప్రవళిక చైర్మన్, కొన్నింటి నరసింహ, సెక్రటరీ విక్రమ్, అడ్వైజరి రవి, యాదయ్య, కుమార్, ఎం బి ఫీల్డ్ డెలిగేట్స్ మస్కు రూపేందర్, బి కుమార్ ,సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను ప్రత్యేకంగా ప్రార్థనలతో జరుపుకున్నారు. చర్చిలో చిల్డ్రన్స్ తో డాన్స్ ప్రోగ్రాం తో ఘనంగా నిర్వహించారు.బాల గ్రామ్ లో అన్నదాన కార్యక్రమం:. ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలి బాల గ్రామ్ పప్పా మండల పరిధిలో తక్కల్లపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో బాల గ్రాములో ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రత్యేకంగా విద్యార్థులతో ఏసుక్రీస్తు ప్రార్థనలను నిర్వహించారు. చుట్టుముట్టు గ్రామాల నుండి మతాల అతీతంగా ప్రజలు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు. క్రీస్తు వేడుకల్లో పాల్గొన్న వారందరికీ మాజీ విద్యార్థులు వందలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు మరచి అరెస్టులపై శ్రద్ధ



**శాసనసభ / హైదరాబాద్ :** ఆరు గ్యారంటీ ల గురించి అసెంబ్లీలో చర్చ సైడ్ ట్రాక్ మళ్లించేందుకే అల్లు అర్జున్ పై అనవసర చర్చ పెట్టారంటూ సీఎం రేవంత్ రెడ్డి పై కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తప్పు పట్టారు.పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ కక్ష్యసాదింపులో భాగంగానే లగచర్ల కేసులో నాపై తప్పుడు కేసులు బనాయించి 37 రోజులు జైల్లో ఉంచి పైశాచిక ఆనందం పొందారన్నారు. ప్రజా సంక్షేమం అంటూ అధికారం చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలు అంటూ అమాయక ప్రజలను ఆకట్టుకొని ఆయన సొంత నియోజకవర్గంలోనే ఓట్లు వేసిన రైతులకు బీడీలు వేసిన ఘనత దేశంలో మొట్టమొదటిసారిగా రేవంత్ రెడ్డి కే చెల్లిందన్నారు.తనను కూడా వాకింగ్ చేస్తూ ఉండగా ఏదో పెద్ద రౌడీని అరెస్టు చేసినట్లుగా వారెంటు లేకుండా తీసుకువెళ్లారన్నారు. లగచర్ల దాడిలో కేటీఆర్ చెప్పడం వల్లే ఇలా దాడి చేయించాను అంటూ తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా కేటీఆర్ ఇరికించే ప్రయత్నం చేశారన్నారని తప్పు పట్టారు. రిమాండ్ రిపోర్టు తనను చదవకుండానే అరెస్టు చేయించారంటూ జైలు నుంచే జడ్జి లెటర్ పంపించాను అన్నారు. పూటకు ఓ కేసు పెట్టి ఆరు గ్యారంటీల అమలును పక్కనపెట్టి అల్లు అర్జున్ చర్చను గంటన్నర పాటు కావాలని అసెంబ్లీలో చర్చించారన్నారు.సినిమా ప్రివ్యూ షో తొక్కిసలాటలో ఓ మహిళ రేవతి చనిపోవడం చాలా బాధాకరమైన విషయమే. కానీ ఈ సంఘటనకు థియేటర్ యాజ మన్యం పై కేసు నమోదు చేసి చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోవాలని తప్ప అనవసరంగా అల్లు అర్జున్ ఇరికించడం సరికాదన్నారు. బాధిత మహిళ చనిపోయిన రేవతికు కుటుంబాన్ని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె కొడుకు వైద్య పరీక్షలు కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత అల్లు అర్జున్ పై ఉందని తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇకనైనా అరెస్టులు, కేసులు పెట్టి రైతులకు బేడీలు వేయడం మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో పరిమాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఖమ్మగూడెం లో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు



**చందూర్ డిసెంబర్ 25 (శాసనసభ న్యూస్) :** మర్రిగూడెం మండల పరిధిలోని ఖమ్మంగూడెం గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. క్రిస్మస్ సంబరాలు తో ఖమ్మంగూడెం గ్రామం మారుమోగింది. పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు.

## అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలి: సిపిఎం

### చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ

**చందూర్ డిసెంబర్ 25 (శాసనసభ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు పైన దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుండి వైదొలగాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. బుధవారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో ఏర్పాటు చేసిన సిపిఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,బడుగు,బలహీన, అట్టడుగు వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలని,సామాజిక,ఆర్థిక, సంస్కృతిక రంగాలలో జాతి నిర్మాణం కోసం పాటుపడిన అంబేద్కర్ పట్ల రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన కేంద్రమంత్రి అమిత్ షా అవహేళనగా మాట్లాడడం యావత్ దేశ ప్రజలందరినీ అవమానపరచడమేనని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగం ద్వారా సర్వ హక్కులు కల్పించి సమానత్వం కోసం పనిచేసిన అంబేద్కర్‌ను ప్రజలు దైవంగా భావిస్తున్నారని ఆయన అన్నారు. అలాంటి మహనీయుని పట్ల అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను దెబ్బ తీసేలా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



రాష్ట్ర ప్రభుత్వం గతంలో 2017లో నిర్మాణం చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్దమౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఉన్న పేదవారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్న తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈరటి వెంకన్న, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బల్లెం స్వామి, గుయ్యని పండు,లక్ష్మమ్మ, యాదయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి అంబేద్కర్ పంచ తీర్థాలు ఎక్కడ ఉన్నాయో తెలుసా



**శాసనసభ / హైదరాబాద్:** సినీ ఇండస్ట్రీ ఆంధ్రకు పోవాలని కాంగ్రెస్ నేతలు కోరుకుంటున్నారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇవాళ ఆయన బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కి అంబేద్కర్ పంచ తీర్థాలు ఎక్కడ ఉన్నాయో తెలుసా అని ప్రశ్నించారు. ముందు వాటిని సందర్శించు రాహుల్ గాంధీ అని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డికి అంబేద్కర్ పై నిజంగా ప్రేమ ఉందా? అంబేద్కర్ పై అభిమానం ఉంటే.ఎన్టీఆర్ ఘాట్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎందుకు నివాళులు అర్పించడం లేదు? అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఆ విగ్రహం ఎవరు పెట్టారు అనేది కాదు.అది ప్రజల సొమ్ముతో నిర్మించిన మహనీయుడి విగ్రహం కదా? అని ఆయన అన్నారు. బీజేపీకి దళితుల మద్దతు ఉంది కాబట్టే వరుసగా 3 సార్లు అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ దళితుల విశ్వాసం కోల్పోయింది కాబట్టే ఆ పార్టీకి కనీసం 100 సీట్లు కూడా తెచ్చుకోలేకపోతోందన్నారు బండి సంజయ్. ఆనాడు కేసీఆర్ మధ్యలోనే అంబేద్కర్ విగ్రహ పనులను నిలిపేస్తే. బీజేపీ ఆ పనులను సందర్శించి వార్నింగ్ ఇస్తేనే పూర్తి చేశారన్నారు బండి సంజయ్.

## అటల్ బిహారీ వాజపేయి 100వ జన్మదిన వేడుకలు













**చందూర్ డిసెంబర్ 25 (శాసనసభ న్యూస్):** భారత దేశ మాజీ ప్రధాని, భారత రత్న దివంగత అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి సందర్భంగా చండూరు మండల మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. తదనంతరం శత జయంతి వేడుకల్లో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు స్థానిక మున్సిపల్ కేంద్రంలోని 206 బూత్ లో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా బుడిగ జంగాల కాలనీలో మిని వాటర్ ట్యాంక్ ను, పరిసరాలను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది. అలాగే వివిధ ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్లో పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల, మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మాదగోని నాగార్జున, యువ మోర్చా రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ రావిరాల శ్రీను, జిల్లా నాయకులు ఇరిగి ఆంజనేయులు, కాసాల వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, యువ మోర్చా జిల్లా నాయకులు, సోమ శంకర్, శిరసవాడ నాగరాజు, పేర్ల గణేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు ఇడికూడా మోహన్, బూత్ అధ్యక్షులు, సామ వెంకట్ రెడ్డి, చిట్టిప్రోలు వెంకటేశం, మల్లేకేడి రాజేష్ ఖన్నా, గన్నవరం నాగరాజు, తోకల రవీందర్, పున్న అరుణోదయ్, బోయపల్లి కిరణ్, నాయకులు రావిరాల ఓంకారం, గండు శ్రీకాంత్, వీరమల్ల రాంశెట్టి, పులకరం నాగరాజు, తీరందాసు నర్సింహ, వేనేపల్లి కేశవరావు, మల్లికార్జున్, కదారి నర్సింహ, నలపరాజు లోకేష్, బొమ్మకంటి చంద్రశేఖర్, దోటి నవీన్, కళ్ళెట్ల నాగరాజు, పెండ్యాల సాయి, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ బద్ధ సంస్థలను అవహేళన చేస్తూ మాట్లాడుతున్నారు

**శాసనసభ / హైదరాబాద్:** నమ్మిన సిద్ధాంతం కోసం వాజపేయి ఎక్కడ రాజీ పడలేదన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ..వాజపేయి విదేశాంగ మంత్రి అయ్యేవరకు.. పాస్ పోర్ట్ రావాలంటే రెండు మూడేళ్లు పట్టేదన్నారు. ఐక్యరాజ్య సభలో హిందీలో మాట్లాడిన తొలి భారత ప్రభుత్వ ప్రతినిధి వాజపేయి అని ఆయన వ్యాఖ్యానించారు. విదేశాల్లో భారత దేశాన్ని కించ పరిచే విధంగా అవహేళన చేసే విధంగా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని, రాజ్యాంగ బద్ధ సంస్థలను అవహేళన చేస్తూ మాట్లాడుతున్నారన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా విదేశాలకు వెళ్ళిన వాజ్ పేయ్.. దేశ ప్రతిష్టను పెంచే విధంగా మాట్లాడారని, ఈనాటి ప్రతిపక్ష నాయకుడికి, ఆనాటి ప్రతిపక్ష నాయకుడికి ఎంత తేడా ఉందో చూడండన్నారు. ఒక్క ఓటుతో ప్రభుత్వాన్ని తృణ ప్రాయంగా వదిలేసి ప్రజల మధ్యకు వెళ్ళారని, నైతిక విలువలతో కూడిన రాజకీయాలు వాజపేయి చేశారన్నారు కిషన్ రెడ్డి. స్వర్ణ చతుర్భుజి పేరుతో 75 వేల కోట్ల రూపాయలతో జాతీయ రహదారులు ప్రారంభించారన్నారు.అంతేకాకుండా..'అన్ని జిల్లా కేంద్రాలను జాతీయ రహదారులకు అటాచ్ చేసే విధంగా నేడు ప్రధాని మోడీ పనిచేస్తున్నారు. కిసాన్ క్రెడిట్ కార్డులు వ్యవస్థను ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి వాజపేయి. వాల్మీకి అంబేద్కర్ అవాస్ యోజన పథకం.. హైద్రాబాద్ లోనే



ప్రారంభించారు. కేసీఆర్ ఒక్క ఇంటికి కూడా భూమి పూజ చేయలేదు. వాజపేయి బహిరంగ సభలకు వాహనాలు పెట్టకపోయినా.. స్వచ్ఛందంగా ప్రజలు వచ్చేవారు.. వాజపేయి స్ఫూర్తితో ప్రధాని మోడీ పనిచేస్తున్నారు.. లక్షమంది యువకులను రాజకీయ నాయకులుగా తయారు చేయాలని మోడీ లక్ష్యంగా పెట్టుకున్నారు.. ఏడాది పాటు వచ్చే డిసెంబర్ 25 వరకు వాజ్ పాయ్ శత జయంతి వేడుకలు కొనసాగుతాయి.. వాజపేయి వ్యక్తిత్వాన్ని ఈ తరానికి తెలియజేసేవిధంగా పనిచేద్దాం' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## రేవతి కుటుంబానికి 2 కోట్ల పరిహారం అల్లు అరవింద్ వెల్లడి





**శాసనసభ / హైదరాబాద్: డిసెంబర్25:** సంధ్య థియేటర్ తొక్కిస లాట ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్ ను పరామర్శించారు నిర్మాత దిల్ రాజు, అల్లు అరవింద్, పుష్ప ప్రొడ్యుసర్ ఎలమంచిలి రవి. అనం తరం బాలుడు శ్రీతేజ్ తండ్రికి ధైర్యం చెప్పిన నిర్మాతలు.అతడి కుటుంబానికి రూ.2 కోట్లు పరిహారం అందజేస్తున్నట్లు నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. ప్రస్తుతం కిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు శ్రీతేజ్.అల్లు అర్జున్ తరపున రూ.1 కోటి, పుష్ప 2 నిర్మా తలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50 లక్షలు ఇవ్వ నున్నట్లు తెలిపారు. ఈరోజు ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, పుష్ప 2 నిర్మాత రవిశంకర్ తో కలిసి అల్లు అరవింద్ కిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు.ఆనంతరం బాలుడు తండ్రి భాస్కర్ తో మాట్లాడి అతడికి ధైర్యం చెప్పారు. అనంతరం అల్లు అరవింద్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్లు సాయం చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే మైత్రీ మూవీస్ సంస్థ భారీ మొత్తంలో ఆర్థిక సహాయం చేసిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 4న సంధ్య థియే టర్ వద్ద జరిగిన తొక్కిస లాటలో రేవతి అనే మహిళ మరణించిన సంగతి తెలిసిందే. అదే ఘటనలో రేవతి కుమారు డు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు.దీంతో అతడిని కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు హెల్త్ బులె టిన్స్ విడుదల చేస్తున్నారు.కిమ్స్ ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
శాసనసభ
తెలుగు దినపత్రిక
గురువారం 26 డిసెంబర్ - 2024

## దిల్లీలో ఎన్డీయే నేతల సమావేశం.. పాల్గొన్న సీఎం చంద్రబాబు

దివంగత నేత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ శత జయంతి నేపథ్యంలో ఎన్డీయే నేతలు దిల్లీలో భేటీ అయ్యారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో పాటు పలువురు ఎన్డీయే మిత్రపక్షాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సమావేశానికి సంబంధించిన అజెండాను అధికారికంగా ప్రకటించనప్పటికీ.. సుపరిపాలన, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఈ భేటీలో పాల్గొన్నవారిలో జేడీయూ నేత, కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ (ఎస్) అధ్యక్షురాలు, కేంద్రమంత్రి అనుప్రియా పటేల్, జేడీఎస్ నేత, కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) నేత, కేంద్రమంత్రి జితన్ రామ్ మాంఝీ, ఆర్‌ఎల్‌ఎం అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా, భారత్ ధర్మ జనసేన పార్టీ అధ్యక్షుడు తుషార్ వెల్లప్పల్లి తదితరులు హాజరయ్యారు. మరోవైపు, దేశ వ్యాప్తంగా ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లుల పరిశీలనకు పీపీ చౌధరి సారథ్యంలో ఏర్పాటైన జేపీసీ జనవరి 8న సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## నేడు సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

గురువారం ఉదయం 10 గంటలకు టాలీవుడ్ ప్రముఖులు ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం కానున్నారు. టాలీవుడ్ డైరెక్టర్లు, నిర్మాతలు అందరం కలిసి రేపు ముఖ్యమంత్రిని కలుస్తామని దిల్ రాజు వెల్లడించారు. సీఎంతో భేటీపై హీరోలు, దర్శకనిర్మాతలకు దిల్ రాజు సమాచారం ఇస్తున్నారు. కాగా, ఈ సమావేశంలో తాజా పరిణామాలు, చిత్ర పరిశ్రమ అభివృద్ధిపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ రోజు అల్లు అరవింద్, మైత్రి మూవీ మేకర్స్‌తో పాటు వెళ్లి కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్‌ను దిల్ రాజు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఇక అల్లు అర్జున్, సుకుమార్, మైత్రీ మూవీ మేకర్స్ కలిసి రేవతి కుటుంబానికి రూ. 2కోట్ల సాయం ప్రకటించిన విషయం తెలిసిందే.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను నిర్బంధించడం పట్ల హరీష్ రావు ఫైర్

అధికారంలోకి వచ్చిన వెంటనే చాయ్ తాగినంత సేపట్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు తీరుస్తామని, వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి, ఏడాది గడిచినా ఉలుకు లేదు, పలుకు లేదని, అన్ని వర్గాలను మోసం చేస్తున్న విధంగానే సమగ్ర శిక్ష ఉద్యోగులను కూడా కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసారు. ఇప్పుడు రోడ్డెక్కి నిలదీస్తే అక్రమ నిర్బంధాలకు గురిచేస్తున్నారు. ఇది హేయమైన చర్య అని ఆయన అన్నారు. నిర్బంధించిన సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణం విడుదల చేయాలని, ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా రెగ్యు లైరైజేషన్ సహా ఇతర హామీలను నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్ రావు అన్నారు.

## తెలంగాణలో ప్రజాపాలన భేష్: పొన్నం లేఖకు రాహుల్ గాంధీ రిప్లై

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ విజయవంతంగా ముందుకు వెళ్తున్నట్లు లేఖలో ప్రస్తావించారు. పొన్నం ప్రభాకర్ రాసిన లేఖకు స్పందిస్తూ.. రాహుల్ గాంధీ తిరిగి లేఖ రాశారు. హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతోన్న తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ చేపట్టిన కార్యక్రమాలను తాను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని.. ప్రజాప్రభుత్వంలో ఉత్తమ పనితీరు ఇలాగే కొనసాగాలని ఆకాక్షిస్తున్నట్లు లేఖలో వెల్లడించారు.

## ఇచ్చిన హామీలను కాంగ్రెస్ తుంగలో తొక్కింది

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటినీ తుంగలో తొక్కిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. మెదక్ చర్చిని సంప్రదించిన ఆమె అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయన్నారు. మహిళలను ఈ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. ప్రతి మహిళకు నెలకు రూ. 2,500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఆ హామీలను నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 30 వేలు బాకీ పడిందన్నారు. పద్దెనిమిదేళ్లు నిండిన ఆడపిల్లలకు ఇస్తామన్న స్కూటీ ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో నేరాలు 40 శాతం పెరిగాయన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే మహిళలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. హామీలపై మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తారన్నారు. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దని డిమాండ్ చేశారు. మొక్కజొన్నలు కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలకు మద్దతు ధర పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఇప్పటికీ రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి రేషన్ బియ్యం ఇవ్వాలన్నారు.

## పక్షిని ఢీకొనడంతోనే విమానం కూలిందా..?

అజర్ బైజన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఫ్లైట్ J2-8243లో కీలకమైన వ్యవస్థలు విఫలం కావడంతోనే ప్రమాదం జరిగిందని నిపుణులు అనుమానిస్తున్నారు. ఈ విమానం బాకు నుంచి రష్యాలోని చెచెన్ ప్రాంతానికి చెందిన గ్రోజ్నికి ప్రయాణిస్తుండగా కజకిస్థాన్‌లోని అక్టౌలో కూలిపోయిన విషయం తెలిసిందే. ఇది వేగంగా కిందికి దూసుకొచ్చి నేలను ఢీకొని ముక్కలుగా విరిగిపోయింది. కొన్ని భాగాలు పూర్తిగా దగ్ధమైనట్లు ప్రమాదానికి సంబంధించిన వీడియోల్లో స్పష్టంగా ఉంది. విమానంలోని కీలకమైన కంట్రోల్స్, బ్యాకప్ సిస్టమ్స్ విఫలమైనట్లు గుర్తించి ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు ఇంటర్‌ఫాక్స్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. తొలుత ఈ విమానం ఓ పక్షిని ఢీకొనడంతో పైలట్లు అత్యవసరంగా ల్యాండింగ్‌కు ప్రయత్నించినట్లు రష్యా ఏవియేషన్ వాచ్‌డాగ్‌ను ఉటంకిస్తూ రాయిటర్స్ పేర్కొంది. మరోవైపు అజర్‌బైజన్ ఎయిర్‌లైన్స్ ఈ ఘటనపై స్పందిస్తూ.. అక్టౌకు మూడు కిలోమీటర్ల దూరంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసిందని పేర్కొంది. అదనపు వివరాలు అందగానే అందిస్తామని పేర్కొంది. వాస్తవానికి గ్రోజ్నికి వెళ్లే మార్గంలో దట్టమైన పొగమంచు కమ్ముకొని ఉండటంతో దీనిని అక్టౌకు మళ్లించినట్లు వార్తలొచ్చాయి. ఈ విమానం నుంచి తమకు అత్యవసర ల్యాండింగ్ కోసం అభ్యర్థన వచ్చిందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

## మెదక్ చర్చిలో నాడు మాటిచ్చి సీఎంగా తిరిగొచ్చా..192 కోట్ల అభివృద్ధి పనులు

ఆ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీని తీసుకొచ్చింది. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుంది అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు, మెదక్ జిల్లాలో రూ. 192 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రూ. 52.76 కోట్లతో మెదక్ నియోజకవర్గంలో వివిధ గిరిజన గ్రామాలను కలుపుతూ రోడ్ల నిర్మాణం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణం చేపడుతున్నారు. మెదక్ జిల్లా స్వయం సహాయక గ్రూప్(SHG) మహిళలకు రూ. 100 కోట్ల బ్యాంక్ లింకేజీ చెక్ అందజేశారు. రూ. 35 కోట్లతో ఏడుపాయల వద్ద రోడ్డు విస్తరణ, డివైడర్ నిర్మాణం, హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. వందేళ్లు పూర్తి చేసుకున్న మెదక్ చర్చి: ప్రత్యేకతలు మెదక్ చర్చి వందేళ్లు పూర్తి చేసుకుంది.

**ఈ చర్చి గురించి కొన్ని ముఖ్యమైన విషయాలు:** **ఆసియాలోనే అతిపెద్ద చర్చి:** మెదక్ చర్చి ఆసియా ఖండంలోనే అతిపెద్ద చర్చిలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ప్రపంచంలో వాటికన్ చర్చి తరువాత అతిపెద్ద చర్చిగా కూడా చెబుతారు. **చరిత్ర:** ఈ చర్చి నిర్మాణం 1914లో ప్రారంభమై 1924లో పూర్తయింది. రెవ. చార్లెస్ వాకర్ పోస్నెట్ దీని నిర్మాణానికి ముఖ్య కారకులు. **నిర్మాణ శైలి:** ఈ చర్చి గోతిక్ నిర్మాణ శైలిలో నిర్మించబడింది. దీని ఎత్తు 175 అడుగులు. చర్చిలోపలి అలంకరణ, రంగుల గాజు కిటికీలు చూపరులను ఆకట్టుకుంటాయి. **ప్రత్యేకతలు :** చర్చిలో ఉన్న పైపు ఆర్గన్ చాలా ప్రసిద్ధి చెందింది. అలాగే, బైబిల్ నుంచి దృశ్యాలను వర్ణించే రంగుల గాజు కిటికీలు ప్రత్యేక ఆకర్షణ. **స్థానం :** ఈ చర్చి తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుంచి సుమారు 90 కిలోమీటర్ల దూరంలో ఉంది. వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఈ చర్చి ప్రాముఖ్యతను, చరిత్రను గుర్తు చేసుకోవడం చాలా ముఖ్యం.

## మేధావులూ..వారితో మా పాలనను పోల్చిచూడండి

భాజపా ఉన్న చోట్ల అభివృద్ధి ఎలా జరిగిందో విశ్లేషించాలి. మా పార్టీ ప్రజల కోసం కట్టుబడి ఉంది. ప్రభుత్వ ఫలాలు ప్రజలకు ఎంత వరకు చేరాయి అన్నదే ప్రామాణికం. కాంగ్రెస్ సర్కారు కేవలం అభివృద్ధి ప్రకటనల హడావుడికే పరిమితమయ్యేది. ఆ పథకాల ఫలాలు ప్రజలకు చేరేవి కావు. ఏళ్ల క్రితం శంకుస్థాపనలు అయిన వాటి పని కూడా ఒక్క అంగుళం ముందుకు జరగకపోవడాన్ని మేము గమనించాము. మా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని తప్పించాము. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జల్‌శక్తిపై ఎవరు పనిచేశారో తెలుసా.. వాస్తవాలను ఇన్నాళ్లూ దాచిపెట్టారు. భారత జల్‌శక్తి, డ్యామ్‌ల వెనుక ఘనత బాబా సాహెబ్ అంబేడ్కర్‌కు చెందుతుంది" అని అన్నారు. అంతకు ముందు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ పేరిట తపాల బిళ్ల, రూ. 100 నాణెంను ప్రధాని మోదీ విడుదల చేశారు. నదుల అనుసంధానంలో మొదటిదైన కెన్-బెత్వా పథకం వల్ల ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు, ప్రత్యేకించి వెనకబడిన బుందేల్‌ఖండ్ ప్రాంతానికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. 2009లోనే అప్పటి కేంద్రప్రభుత్వం దీన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. మొత్తం ఒకేసారి కాకుండా దశలుగా విభజించి పనులు చేపట్టాలని నిర్ణయించింది. మొదటి దశకు 2017 జూన్‌లో పెట్టుబడి అనుమతి లభించింది.

## సామాన్యుల చుట్టంగా 'భూ భారతి 2024' చట్టం - ధరణికి, ఆర్వోఆర్ చట్టానికి ఉన్న వ్యత్యాసాలు, కొత్త అంశాలు ఇవే !

ఎన్నోఏళ్ల తరబడి సాగు చేస్తున్నారు. సెప్టెంబరు 2017 వరకు ఆయనకు పట్టా పాసుపుస్తకం ఉంది. భూదస్త్రాల ప్రక్షాళన ఆ తర్వాత వచ్చిన ఆర్వోఆర్ చట్టంతో కొత్త పాసు పుస్తకం మాత్రం రాలేదు. కనీసం ధరణిలో పేరు, భూమి వివరాలు కూడా లేవు. వాటి కోసం ఇన్నేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారం లభించలేదు. తాజాగా భూ భారతి చట్టంలో జిల్లా స్థాయిలో ఆ రైతుకు పాసుపుస్తకం వచ్చే అవకాశం ఉంది.

మడెప్ప అనే రైతు తన పేరు మీద అదనపు విస్తీర్ణం నమోదైందని, దాన్ని తొలగించాలని రాసిచ్చినందుకు 2019లో అధికారులు ఆయనకు చెందిన 4.30 ఎకరాలను కూడా ధరణి నుంచి తొలగించి వేరేవారి పేరుమీద చేర్చారు. తిరిగి ఆయన ఖాతాలో చేర్చడానికి పాత చట్టం ప్రకారం వెసులుబాటు లేకపోవడంతో ఇప్పటివరకు సాధ్యం కాలేదు. అయితే ప్రస్తుతం కొత్త చట్టంతో జిల్లా స్థాయిలోనే ఈ సమస్య పరిష్కారం కానుంది.

**ఏ చట్టంలో ఎలాంటి అంశాలు ఉన్నాయో తెలుసుకుందాం :**

**1. సేవలు :** ఆర్వోఆర్ - 2020(ధరణి): ధరణి చట్టం ద్వారా పోర్టల్ ఏర్పాటు చేశారు. ఏకకాలంలో వారసత్వ బదిలీ, రిజిస్ట్రేషన్-మ్యుటేషన్, బహుమతి, నాలా, బహుమతి, భాగ పంపిణీ సేవలు అందించింది. కానీ అభ్యంతరాలకు మాత్రం అవకాశం కల్పించలేదు, ఆర్వోఆర్ - 2024(భూ భారతి) : 2020లో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణి పోర్టల్ పేరును భూ -భారతిగా మార్చారు. వారసత్వ బదిలీ మినహా అన్ని లావాదేవీల్లో ఏకకాల రిజిస్ట్రేషన్-మ్యుటేషన్ సేవలు కొనసాగనున్నాయి. మ్యుటేషన్‌పై అభ్యంతరాలను సైతం స్వీకరించేలా అప్పీళ్లకు అవకాశం కల్పించారు. **2. పట్టా భూముల సమస్యలు :** ఆర్వోఆర్ - 2020(ధరణి) : ధరణి పోర్టల్‌లో సమాచారం ఉన్న భూములకు సంబంధించిన వాటికి మాత్రమే లావాదేవీలు జరిపేందుకు అర్హత ఉండగా పాసుపుస్తకాలు జారీ చేసేవారు. 2017-18లో దస్త్రాల ప్రక్షాళన చేపట్టగా భూముల సమాచారాన్ని మాత్రమే ధరణిలో పొందుపరిచారు. సమస్యల పరిష్కార వ్యవస్థను కూడా ఏర్పాటు చేయలేదు. **ఆర్వోఆర్ - 2024(భూ భారతి):** పోర్టల్లో సమాచారం ఉన్న భూముల లావాదేవీలకు అనుమతి ఇస్తారు. సాగులో ఉన్నా హక్కుల రాని సుమారు 8 లక్షల ఎకరాలకు చెందిన రైతులకు హక్కులు కల్పిస్తారు. ఆర్వోఆర్-1971 కింద పాసుపుస్తకాలు ఉన్నవారికి కొత్తచట్టంలోని హక్కులు కల్పిస్తారు. ఖాతాల్లో తేడాలు, సర్వే నంబర్లలో తప్పులు, రికార్డులో భిన్నంగా సాగు వేరేచోట ఉండటం తదితర సమస్యలు ఉన్నప్పటికీ అసలు సాగుదారుల పేరు మీద హక్కులు కల్పిస్తారు.

**3. పార్ట్-బీ వివాదాలు :** ఆర్వోఆర్ - 2020(ధరణి): భూ దస్త్రాల ప్రక్షాళన సమయంలో హక్కుల్లో వివాదాలు ఉంటే ఆ భూములను పార్ట్-బి కింద పక్కనే పెట్టేసేవారు. అయితే దీనిపై విచారణ చేసి పరిష్కారం కల్పించాలని నిర్దేశించినప్పటికీ చట్టంలోని ఆ మేరకు అధికారాలు కల్పించలేదు. దీంతో ఆ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. **ఆర్వోఆర్ - 2024(భూ భారతి):** సుమారు 18 లక్షల ఎకరాల్ను పార్ట్-బీ కింద ఉన్నట్లు అంచనా వేశారు. హద్దుల సమస్యలు, సర్వే లోపాలు, చిన్నచిన్న వివాదాలు, మ్యుటేషన్‌పై ఫిర్యాదులు వంటిపై అధికారులు విచారణ చేపట్టారు. దీని కోసం మూడు రకాల పరిష్కార మార్గాలను కల్పించారు. సులభతరంగా ఉన్న సమస్యలను తహసీల్దారు స్థాయిలో, మధ్యస్తంగా ఉన్న సమస్యలను ఆర్డీవో స్థాయిలో, తీవ్రస్థాయిలో ఉన్న సమస్యలను కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా సెక్షన్లు ఏర్పాటు చేశారు. సుమారు 23 రకాల భూ యాజమాన్యాలకు సంబంధించి పరిష్కారాలు చూపుతారు. ఈ నేపథ్యంలో ఏమైనా అభ్యంతరాలు తలెత్తితే అప్పీలుకు అవకాశం ఉంది. **4. వారసత్వ బదిలీ :** ఆర్వోఆర్ - 2020(ధరణి): వారసత్వ బదిలీ ప్రక్రియలో కుటుంబసభ్యుల ఉమ్మడి అంగీకార పత్రం, సభ్యుల హాజరు తప్పనిసరిగా చేసినా అధికారులకు నోటీసులు జారీ చేసే అధికారం మాత్రం కల్పించలేదు. ఈ నేపథ్యంలో స్లాట్లు బుక్ చేసుకుంటే చాలు వారసత్వ బదిలీ పూర్తయ్యేది. ఈ క్రమంలో ఇతర కుటుంబసభ్యుల నుంచి పెద్దఎత్తున అభ్యంతరాలు, ఫిర్యాదులు వచ్చేవి. **ఆర్వోఆర్ - 2024(భూ భారతి):** పాత చట్టంలాగా కాకుండా కొత్త చట్టంలో వారసత్వ బదిలీపై కుటుంబసభ్యులకు తహసీల్దారు నోటీస్ జారీ చేస్తారు. విచారణ జరిపి మ్యుటేషన్ ఉత్తర్వు జారీ చేస్తారు. ఏదైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలుకు కూడా అవకాశం ఉంటుంది. **5. ఎసైన్డ్ భూములకు పట్టాలు :** ఆర్వోఆర్ - 2020(ధరణి): పూర్తిస్థాయిలో విచారణ లేకపోవడంతో ఎసైన్డ్, లావుణీ భూములకు స్పష్టత ఉన్నదని భావించిన చోట మాత్రమే పాసుపుస్తకాలు జారీ చేశారు. **ఆర్వోఆర్ - 2024(భూ భారతి):** ఎసైన్డ్, లావుణీ తదితర భూములు దాదాపు 24 లక్షల ఎకరాలు ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వ అంచనా. గతంలో వీటికి పాసుపుస్తకాలు జారీ చేయలేదని గుర్తించారు. తాజాగా రైతులు దరఖాస్తు చేసుకోకున్నా పట్టా పాసుపుస్తకాలు అయితే జారీ చేస్తారు. అవసరమైతే విచారణ జరుపుతారు. **6. అప్పీళ్ల వ్యవస్థ :** ఆర్వోఆర్ - 2020(ధరణి): ధరణి పోర్టల్‌లో ఉన్న రైతుల సమాచారమే మాత్రమే ఫైనల్. మ్యుటేషన్ సంబంధిత హక్కుల విషయంలో అభ్యంతరాలుంటే కోర్టులను ఆశ్రయించడం తప్ప మరో పరిష్కారం లేదు. పట్టా భూమి ప్రభుత్వ భూమిగా నమోదైందని, భూ విస్తీర్ణాలలో హెచ్చుతగ్గులు నమోదయ్యాయని పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. **ఆర్వోఆర్ - 2024(భూ భారతి):** 18 రకాల భూములకు సంబంధించి యజమాని హక్కుల మార్పిడిలో సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. అయితే కోర్టులకు వెళ్లకుండా నేరుగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసే అవకాశం కల్పించారు. రాష్ట్రంలో ఉన్న 18 రకాల భూముల్లో ఆరు తహసీల్దారు. మిగితా భూములకు ఆర్డీవో మ్యుటేషన్ పూర్తి చేస్తారు. అంతేకాకుండా అభ్యంతరాలపై అప్పీళ్లకు కూడా అవకాశం కల్పించారు.

## తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు
## పోలీసులు స్ట్రాంగ్ వార్నింగ్..




శాసనసభ / హైదరాబాద్ : డిసెంబర్25: సంధ్య థియేటర్ ఘటనకు సంబంధించిన వీడియోను రెండ్రోజుల క్రితం మీడియా ముందు రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. అల్లు అర్జున్ రావటంతోనే తొక్కిసలాట జరిగినట్లు చెబుతూ వీడియోను రిలీజ్ చేశారు. ఇదిలా ఉండగా తాజాగా మరో సీసీటీవీ ఫుటేజి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది ఆ వీడియోలో అల్లు అర్జున్ థియేటర్‌లోకి రాకముందే అపస్మారక స్థితిలో ఉన్న రేవతిని బయటికి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఈ పాయింట్ నే అల్లు అర్జున్ ఫ్యాన్స్, నెటిజన్లు లేవనెత్తుతున్నారు. అల్లు అర్జున్ రాకముందే తొక్కిసలాట జరిగిందని కామెంట్లు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. సంధ్య థియేటర్ తొక్కిస లాట ఘటనపై సోషల్ మీడియాలో ఎవరైనా తప్పుడు సమాచారం, ప్రజలను అపోహలకు గురిచేసేలా వీడియోలు పోస్టు చేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. అల్లు అర్జున్ రాకముందే తొక్కిసలాట జరిగినట్లు కొందరు తప్పుడు వీడియోలు పోస్టు చేసిన అంశం తమ దృష్టికి వచ్చిందని హైదరాబాద్ పోలీసులు వెల్లడించారు. ఇలా ఎడిటెడ్ వీడియోలు వైరల్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## కేవలం రూ.50 చెల్లిస్తే చాలు మీ ఇంటికే కొత్త పాన్ కార్డ్



శాసనసభ / హైదరాబాద్ : డిసెంబర్25: బ్యాంక్‌లో రూ. 50 వేల కంటే ఎక్కువ లావాదేవీలు, ఐటీఆర్ దాఖలు, బ్యాంక్ డిపాజిట్లకు పాన్ తప్పనిసరి. అయితే మీరు క్యూఆర్ కోడ్‌తో ఉండే కొత్త పాన్ కార్డు పొందాలనుకుంటే ఈజీగా దరఖాస్తు చేసుకోవచ్చు అయితే ముందుగా ఎన్ఎస్ డి ఎల్ వెబ్‌సైట్‌కి వెళ్లి పాన్, ఆధార్, పుట్టిన తేదీ వంటి వివరాలు నమోదు చేయాలి. రూ. 50 చెల్లిస్తే 15-20 రోజుల్లో కార్డ్ మీ ఇంటికి వస్తుంది. ఎన్ఎస్ డి ఎల్ వెబ్ సైట్లో దరఖాస్తు చేసిన 24 గంటల్లోపు మీకు ఈ-పాన్ నెంబర్ వస్తుంది. దాన్ని కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## జనవరి 21న కృష్ణా బోర్డు సమావేశం..!!



అమరావతి / శాసనసభ : కృష్ణానది యాజమాన్య బోర్డు సమావేశాన్ని వచ్చేనెల 21న నిర్వహించేందుకు బోర్డు నిర్ణయించింది. ఈమేరకు బోర్డు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సమాచారం పంపింది. ఈ సమావేశంలో చర్చించేందుకు తెలంగాణ 13, ఏపీ ఆరు అంశాలను బోర్డుకు అందజేశాయి. బోర్డు ఆర్థిక వ్యవహారాలు2 రాష్ట్రాలు ఇవ్వాల్సిన నిధుల వాటా, బోర్డు విధి విధానాల ఖరారు, ఖాళీలభర్తీ, ఏపీకి బోర్డు తరలింపు వంటి అంశాలను బోర్డు ఉమ్మడిఎజెండాలో చేర్చింది అని సమాచారం తెలియపరిచారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ గడువు పొడిగింపు




శాసనసభ / హైదరాబాద్ : డిసెంబర్25: రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ (గుర్తింపు కార్డు) గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 31న అక్రిడేషన్ కార్డుల గడువు ముగియనుంది. ఈ గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఐ అండ్ పీఆర్ అధికారులు పేర్కొన్నారు. జనవరి 1 నుంచి మార్చి 31 వరకు అక్రిడేషన్ల గడువును పొడిగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు అధికారులు సమాచారం తెలియజేశారు.

## ఉచిత బస్సు ప్రయాణంపై మరో కీలక పరిణామం



అమరావతి / శాసనసభ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి హైదరాబాద్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. అక్కడ అమలవుతున్న మహాలక్ష్మీ పథకం గురించి ఆయన ఆరా తీసినట్లు తెలుస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం అక్కడ తీసుకున్న నిర్ణయాలు, విధివిధానాల గురించి రేవంత్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. కాగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై సీఎం చంద్రబాబు మంత్రులతో కమిటీ వేసిన సంగతి తెలిసిందే.

## కోదండరాముడి విగ్రహ ప్రతిష్ఠలో వైఎస్ జగన్



పులివెందల శాసనసభ డిసెంబర్ 25 : పులివెందులలో రెండో రోజు కొనసాగిన వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన. లింగాల మండలం తాతిరెడ్డిపల్లిలో కోదండరాముడి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న వైఎస్ జగన్.. తన హయాంలో రామాలయానికి రూ. 34లక్షలు మంజూరు చేసిన వైఎస్ జగన్..వైఎస్ జగన్ రాకతో తాతిరెడ్డిపల్లిలో నెలకున్న పండగ వాతావరణం..ప్రజలతో మమేకమైన వైఎస్ జగన్..

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918